# మేలుకొలుపు

●

(సంజీవరావు)

●

ఇంటికి వస్తూనే మా ఆవిణ్ణి Surprise చేద్దామనే ఆలోచన నా మనసిబుర్రలో తళుక్కున మెరిసింది.

"రాధా" పిలిచాను.

మెల్లిగా నన్ను సమీపించింది. ఆమెలో అంత ఉత్సాహం లేనట్టుంది. చూద్దాం! ఎంతసేపిలా సీరియస్‌గా ఉంటుందో! "నేనేం తెచ్చానో చెప్పాలి. అల్ కరక్టయితే పూర్ణాబహుమానం దొరుకుతుంది" వేలసంఖ్యలతో చదువరులని ఆశ పెట్టే పజిల్సు Advertisements ని యిమిటేట్ చేస్తూ ఆవిడ దీర్ఘాలోచనలో పడింది. ముందున్న కళ్యాలందరు 'వి' చూపుతుంది. ఛడాలున, తన ప్రాబ్లం సాల్వయినట్టు గర్వంగా "నాకోసం, మంచి చీర తెచ్చారు. జీతం అందిందికాబోసు" అంది, తనమాటకు తిరుగులేనట్టు.

ఛట్. ఈ ఆడవాళ్లకు ఎప్పుడు చీరలు, నగలు తప్పిస్తే యీ రెండు లోకాల్లోను యిహ కోరవలసిందేమి లేదు కాబోలు. లద్దా గొప్పా చదువుతుంది. ఈమెకు యింకా ఆ దుర్గుణం పోలేదు. మా ఆవిణ్ణి చూస్తుంటే పరీక్షా ఫలితాలకోసం ఎదురుచూస్తున్న విద్యార్థి జ్ఞాపకానికి వచ్చాడు. "కాదు" సీరియస్‌గా అన్నాను. ద్వీపాంతర శిక్ష విధింపబడిన ఖైదీవలె నించుంది మౌనంగా. నా డ్రాయరుతీసి, పత్రిక చూపించాను. అందులో నా "ప్రేమగాథ" పడింది.

"ఓస్, ఇంతేనా" అంది వెక్కిరింపుగా "ఇంకేదో అనుకున్నాను. Much ado about nothing" అంది తన ఇంగ్లీషు భాషా జ్ఞానాన్ని వెల్లడిస్తూ.

నేను చిన్నబుచ్చుకోటం చూసి క్షణంలో తిరిగి "ఏమి కథంటే" అంది మృదువుగా.

ఈ ఆడవాళ్ళకి ఎంతయినా చెల్లు. క్షణంలో ఊసరవెల్లిలా మార్చేస్తారు మగాడి Moods "నీవు చదవాలి! అయినా చెప్తావిను. నేనొక అమ్మాయిని ప్రేమించాను. మాది బాల్యంనించి వచ్చిన ప్రణయం. అయితే కాలమార్పుల్నిబట్టి, సంఘనియమాల్నిబట్టి మా ప్రణయం విడిపోయింది. నామీద గంపెడాశ పెట్టుకుని. నన్నే దైవంగా పూజించిన ఆమె శుష్కించి, శల్యమై చివరకు ప్రాణత్యాగం చేస్తుంది."

పత్రికలో ఎన్నో పేజీలు ఆక్రమించిన నా కథ సారాంశము మూడు ముక్కల్లో చెప్పాను. నా Synopsis ఆమెలో ఎటువంటి Effect తీసికొచ్చింది కని పెట్టున్నా.

"ఇలా మీ రెంతమందిని మోసం చేసారండి" వచ్చింది సమాధానం.

"కాని, ఇది భావ ప్రధానమైన కథ......" నేనింకా పూర్తిచేయకముందే ఎత్తుకుంది "నిజమే! ఉత్తమభావాలతో జీవితంలోని ఆదర్శాలని రూపించే కథ. తృణప్రాయమైన యీ జీవితాన్ని ఆనందమయంచేసే, ప్రేమతత్వాన్ని బోధించే కథ. అయితే ఎప్పుడూ పాడిందేపాటా! నిత్యమూ "వెన్నెలవిహారమేనా! కోకిలపాటలే మన జీవితాశయాలా! ప్రతిక్షణం మనం యదార్థజీవితంలో ఉన్నామనే విషయం మర్చిపోయి ఊహాప్రపంచంలో ఊగులాడుటమేనా" ఆగింది. నాకు కోపంవచ్చింది. ప్రేమకు జరిగే అవమానాన్ని నేను సహించలేను.

"ప్రేమ మహత్తరమైనది, ఉత్కృష్టమయినది........"

"గంభీరమైనది, అద్వితీయమైనది. అప్రతీతమయినది, ఘోరమయినది. మళ్లా అందుకుంది" గాని ప్రతిదానికి హద్దూ మితం అనేది ఉండాలి. యావత్ ప్రపంచాన్ని ప్రళయం ముంచేస్తుంది. ప్రపంచ స్వాతంత్ర్యాన్ని అరికడ్డానికి అక్షరాజ్యాలు అనేక

ఘోరాలు చేస్తున్నాయి. మన భారతదేశానికి యీ యుద్ధజ్వాలలు తాకాయి. ఇలాంటి విషమపరిస్థితుల్లో ప్రేమసౌధాలు నిర్మిస్తూ, ప్రేమనగరంలో విహారిస్తుంటారు. వర్తమానసంఘటనలు మాకు అనవసరం. పురాణకాలంనాటి ప్రేమకథలు వ్రాస్తుంటారు. కర్షకకార్మికజనాన్ని చూడండి. ఒకప్రక్క వారిరక్తంనించి కూర్చిన ధనాన్ని వ్యయంచేస్తున్న ధనికుల నిరంకుశాధికారంక్రింద కృంగిపోతున్నారు. దేశస్థితిగతులు తెలిసేజ్ఞానంలేక, అంధకారంలో అల్లాడుతూ! వారి స్వల్పలాభాలతో తృప్తిపడుతూ, దేవుడూ, ఖర్మ అంటూ వారిజీవితాల్ని సర్వనాశనం చేస్తున్న యీ ధనికవర్గంయొక్క ఘోరాలు గ్రహించలేని మూఢత్వంలో ఉన్న కార్మికులఘోష మాకు వినపడ్డంలేదూ! మరోవైప్రక్క భారత విముక్తిమోక్షానికి అడ్డంవస్తూన్న ఫాసిష్టుశక్తుల దురంతర కార్యాలు మాకు ప్రత్యక్షంగా కన్పడ్డంలేదూ! ఇలాంటిపరిస్థితుల్లో రచయితల కర్తవ్యం ఏమిటి? ఈసమస్యలను ఎదుర్కొని వీటిని పరిష్కరించే బాధ్యత మాదికాదూ? ఫాసిష్టుశక్తుల బెదిరింపులు, దొంగవార్తలు, మైనారిటీసంఘసమస్యలు, హిందూ ముస్లిం వైరాలు, యీవిధంగా అనేక సమస్యలు మనదేశంయొక్క సంఘీభావాన్ని పటాపంచలు చేస్తున్నాయి.

మనపట్టణాల్లో, గ్రామాల్లో అనేక సమస్యలున్నై. సందడిలో సడేమియా అంటూ, వర్తకులు ధరల్ని అమితంగా పెంచేసారు. పాతసరకంతా క్రొత్తదని. అపరిమితమైన ధరలుపెట్టారు. ప్రభుత్వం, తనుసామగ్రికి ధరలు fix చేసినా ఎంతమంది దొంగకేట్లకి అమ్మి ప్రజలధనాన్ని దోచుకుంటున్నారు. ధనికులకు యివిలెక్కా! బాధపడవల్సింది బీదవాళ్లు. ఈ ఘోరాలు గ్రహించలేక అనేకబాధలకు గురిఅవుతున్నారు కర్షకకార్మికవర్గం. ఇలాంటి విషమసమస్యలన్నీ ప్రజలకుబోధించి, వీటినుండి విముఖులయ్యే మార్గాన్ని చూపించాలి. ఇలాంటిఘోరాలన్నీ ఖండించి ప్రజలకు సన్మార్గం చూపించాలి. లేనట్లయితే దేశంలో అరాజకమనే ప్రమాదం తప్పక తటస్థిస్తుంది.

ఇలాంటి సమస్యలన్నీ వ్యాసరూపంగా వ్రాస్తే? ఆ బాలగోపాలానికి అర్ధమయ్యేటట్టు కథలువ్రాసి యిలాంటి feelings మా పాత్రల్లో ప్రవేశపెట్టి పత్రికల్లో ప్రచురించిత్తే, దేశానికి ప్రజలకి ఎంతయినా సేవచేసినవారవుతారు. అంతేగాని ప్రేమకథలని పడిచస్తే, ఏమిలాభముండదండి?

అని అడిగింది. ఇవన్ని చూచి నా రాధ "తెలివి" కి నిర్ఘాంతపోయినాను,

మొన్న జరిగిన మీటింగ్ లో మా రాధా, లెక్చరటా ఇది.


కథాంజలి

[కథల మాసపత్రిక]

ప్రతి నెల 1-వ తేది వెలువడుతుంది.

సంచిక వెల 0—2—0.

సంవత్సర చందా 1—12—0.

ఏజంట్లు లేని వూరులో ఏజంట్లు కావలెను, మంచి కమీషను ఇవ్వబడును.

వివరములకు,

మేనేజరు:

కథాంజలి

క్రిష్ణప్పనాయకన్ టాంకువీధి,

జి. టి., మదరాసు.